# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 11.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 67 ‖ వెల (Price) రూ.8.00

సప్తమి

ఆదివారం, సూర్యోదయం: 5-58, సూర్యాస్తమయం: 6-44. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి పూర్తి. నక్షత్రం: స్వాతి పూర్తి. వర్జ్యం: పగలు 12-04 నుంచి పగలు 1-51 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-07 నుంచి సాయంత్రం 6-43 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-01 నుంచి సాయంత్రం 5-52 వరకు. అమృతకాలం: రాత్రి 10-44 నుంచి రాత్రి 12-31 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## హిండెన్‌బర్గ్ మరో బాంబ్



సెబీ చైర్‌పర్సన్ మాధవీ పురిపై సంచలన ఆరోపణలు

అదానీ గ్రూప్ షెల్ కంపెనీల్లో రహస్య వాటాలు

భర్తతో కలిసి పెట్టుబడులంటూ డాక్యుమెంట్ విడుదల › 12

నమస్తే తెలంగాణ నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



ఏప్రిల్ నెలలో కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురై నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్సపొందుతున్న విద్యార్థినులు



సూర్యాపేట జిల్లా దోసపహాడ్ గురుకులంలో ఇటీవల కుమార్తె మృతి చెందడంతో రోదిస్తున్న సరస్వతి తల్లిదండ్రులు

# గతి తప్పిన గురుకులం

## ఫుడ్ పాయిజన్.. పాముకాట్లు.. బలవన్మరణాలు

### ఎనిమిది నెలల్లో అంతా అస్తవ్యస్తం

- రెసిడెన్షియల్ స్కూళ్లలో వరుస ఘటనలు
- ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు
- కలుషిత ఆహారంతో దవాఖానలపాలు
- రాష్ట్రంలో 30కి పైగా పాముకాటు కేసులు
- సస్పెన్షన్లతో సరిపెడుతున్న ఉన్నతాధికారులు
- దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెట్టని ప్రభుత్వం
- పని ఒత్తిడితో ఉపాధ్యాయుల పర్యవేక్షణ కరువు
- విద్యాకుసుమాలు రాలుతున్నా పట్టని సర్కార్
- ఎత్తేసే కుట్రతోనే నిర్లక్ష్యమంటున్న విపక్షాలు

హైదరాబాద్, ఆగస్టు10 (నమస్తే తెలంగాణ): నిన్నమొన్నటిదాకా దేశానికే తలమానికంగా నిలిచిన తెలంగాణ గురుకులాలు, ఇప్పుడు ఏ క్షణం ఏం జరుగుతుందోననే భయంతో వణికిపోతున్నాయి. ఓ వైపు ఫుడ్‌పాయిజన్, మరోవైపు విద్యార్థుల ఆత్మహత్యల వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్నాయి. పాముకాట్లు, ఎలుకకాట్లు, కలుషిత ఆహారంతో పిల్లలు దవాఖానల పాలుకావడం, పరిస్థితి విషమించి పిట్టల్లా రాలిపోవడం, అనుమానాస్పద మరణాలు చోటుచేసుకోవడం, బలవన్మరణాలకు పాల్పడటం ఇటీవల కొంతకాలంగా ఆందోళన కలిగిస్తున్నది. సోషల్ › 2వ పేజీలో



### డెంగ్యూతో విద్యార్థిని మృతి

గుండాయిపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఘటన › 2

## గ్రామాల్లో కుక్కలు.. గురుకులాల్లో ఎలుకలు



రైతుభరోసా లేదు.. తులం బంగారం ఇస్తలేదు

పింఛన్ పెంపు దేవుడెరుగు.. ఉన్నదీ రాకపాయె

నిర్వహణ లేక చెత్తకుప్పలుగా మారిన గ్రామాలు

డీజిల్‌కు పైసల్లేవ్.. సఫాయిలకు జీతాల్లేవ్

పడకేస్తున్న పల్లెలు .. విజృంభిస్తున్న విషజ్వరాలు

ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు

కేసీఆర్ పాలనలో ఈ పరిస్థితి ఉండేదా? › 3

మాజీ మంత్రి హరీశ్‌రావు

## విద్యార్థుల మరణాలు సర్కారీ హత్యలే

గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా స్పందించని కాంగ్రెస్ సర్కార్

రెసిడెన్షియల్ స్కూళ్ల మూసివేతకు కుట్ర

కేసీఆర్ కిట్లు ఇవ్వక పోవడం వల్లే సర్కార్ దవాఖానల్లో తగ్గిన ప్రసవాలు

ఎమ్మెల్యేలు కే సంజయ్, కౌశిక్‌రెడ్డి › 2

## వార్షికాదాయం 2 లక్షల్లోపు ఉంటేనే

# రేషన్‌కార్డు

పట్టణ ప్రాంతాల్లో జారీకి లెక్క ఇది

పల్లెల్లో భూమి కూడా పరిగణనలోకి

రెండుంటే ఒకటి వదులుకోవాల్సిందే

కొత్త కార్డుల జారీకి విధివిధానాలు

సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలన

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం



హైదరాబాద్, ఆగస్టు10 (నమస్తే తెలంగాణ): కొత్త రేషన్‌కార్డుల జారీకి సిద్ధమవుతున్న ప్రభుత్వం ఎవరెవరికి ఇవ్వాలనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చింది. పట్టణ ప్రాంతా ల్లో రేషన్‌కార్డుల జారీకి రూ. 2 లక్షల వార్షిక ఆదాయ పరిమితి విధించాలని నిర్ణయించినట్టు దీనిపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు, లేదా 3.5 ఎకరాల మాగాణి, లేదా 7.5 ఎకరాల మెట్టభూమి ఉన్న వారిని అర్హులుగా గుర్తించాలని అధికారులకు సూచించింది. పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం శనివారం సచివాలయంలో పౌరసరఫరాల కార్యదర్శి డీఎస్ చౌహాన్, ఆరోగ్యశాఖ కార్యదర్శి చొంగ్తూ తదితరులతో భేటీ అయింది. ఈ సందర్భంగా రేషన్‌కార్డుల జారీపై సుదీర్ఘంగా చర్చించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారందరికీ రేషన్‌కార్డులు అందేలా లోతైన అధ్యయనం చేయాలని నిర్ణయించింది. రాజకీయాలకు అతీతంగా అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులందరి నుంచి సలహాలు, › 2వ పేజీలో



సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీ సంఘాలు సత్యాగ్రహ దీక్ష చేపట్టాయి. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీసీ నేత రాజారాం యాదవ్ తదితరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న ఆర్ కృష్ణయ్య. చిత్రంలో దాస్యం వినయభాస్కర్, జాజుల శ్రీనివాసగౌడ్ తదితరులు

## 'సుంకిశాల'పై విచారణకు వెనుకడుగు ఎందుకు?

ప్రమాదానికి బాధ్యులెవరు? కప్పిపుచ్చుతున్నదెవరు?

కాంట్రాక్టు సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా ఆపుతున్నదెవరు?

రాహుల్‌గాంధీకి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలు



హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): కోట్లాది రూపాయల నష్టం జరిగిన తర్వాత కూడా సుంకిశాల ప్రమాదాన్ని చిన్నదిగా చూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. లోపభూయిష్టంగా పనులు చేసిన కాంట్రాక్టింగ్ ఏజెన్సీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా తెలంగాణ › 3వ పేజీలో

## తాజా అప్పు.. 3వేల కోట్లు

ఈ మంగళవారమే 3 వేల కోట్ల రుణం

వారం రోజుల్లో 6 వేల కోట్లకు అప్పు

గడిచిన 9 నెలల్లో రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన అప్పు 35,118 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): రిజర్వు బ్యాంకు వద్ద రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ మరో రూ.3000 కోట్లు అప్పు తీసుకోనున్నది. ఈ నెల 6వ తేదీనే రూ.3000 కోట్ల రుణం తీసుకున్న రేవంత్‌రెడ్డి సర్కార్.. మరోసారి ఈ నెల 13న మళ్లీ రూ.3000 కోట్ల అప్పు తీసుకొనేందుకు చర్యలు చేపట్టింది. వెయ్యి కోట్ల విలువైన మూడు బాండ్లను ఆర్బీఐ వద్ద వేలానికి పెట్టింది. మూడు వేల కోట్ల విలువైన బాండ్లను వేర్వేరుగా 11 ఏండ్లు, 14 ఏండ్లు, 21 సంవత్సరాల కాలానికి రాష్ట్ర ఆర్థికశాఖ ఆర్బీఐకి జారీచేసింది. వీటిని ఈ నెల 13న వేలం › 2వ పేజీలో

# 'స్థానికత' పాపం సర్కారుదే

మెడికల్ సీట్లలో 'ఉమ్మడి' కోటా జూన్ 2తో ముగుస్తుందని తెలిసినా రేవంత్ సర్కార్ తగిన చర్యలేవీ తీసుకోలేదు. కాళోజీ హెల్త్ వర్సిటీ వీసీ అలర్ట్ చేస్తూ లేఖరాసినా సర్కారు స్పందించలేదు. పొరుగు రాష్ట్రం ఏపీ 'స్థానికత'ను నిర్ధారిస్తూ జీవో తెచ్చినా మన ప్రభుత్వం అప్రమత్తం కాలేదు. తీరా అడ్మిషన్ల ముంచుకురాగానే అప్పుడు మేల్కొన్నది. అప్పటికప్పుడు ఆగమేఘాలపై ఉత్తర్వులు తెచ్చింది. 'స్థానికత'ను నిర్ధారించే నిబంధనలను మార్పు చేస్తూ తెచ్చిన జీవో 33తో విద్యార్థులు హతాశయులయ్యారు.



తెలంగాణలో ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగా తీరని నష్టం


ఎనిమిది నెలలుగా పట్టించుకోకుండా సర్కారు చోద్యం

చివరిక్షణాల్లో అడ్డగోలు నిబంధనలతో జీవో 33 జారీ

విద్యార్థుల జీవితాలతో చెలగాటం.. విమర్శల పాలు

ముందుగానే స్థానికతను నిర్ధారించిన ఏపీ సర్కారు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో స్థానికత నిర్ధారణలో ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నది. స్థానికత నిర్ధారణ కోసం ఈ ఏడాది ప్రారంభం నుంచే విజ్ఞప్తులు అందినా ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ, ఏపీ మధ్య ఈ ఏడాది జూన్ 2తో 'ఉమ్మడి' బంధం శాశ్వతంగా ముగిసిపోతుందని ముందుగానే తెలిసినా పట్టించుకోలేదు. చివరిక్షణాల్లో జీవో ఇచ్చిన పాలకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. మెడికల్ సీట్లలో ఉమ్మడి కోటాపై నిర్ణయం తీసుకోవాలని, స్థానికతను నిర్ధారించాలని కాళోజీ నారాయణ రావు యూనివర్సిటీ నుంచి ఈ ఏడాది జనవరిలోనే వైద్యారోగ్య శాఖ కార్యదర్శికి లేఖ › 2వ పేజీలో



### బంగ్లా చీఫ్ జస్టిస్ రాజీనామా

నిరసనకారుల ముట్టడితో నిమిషాల్లో పదవికి గుడ్ బై

పదవి నుంచి తప్పుకున్న బంగ్లా బ్యాంక్ గవర్నర్ › 7

### కాంగ్రెస్‌లో రాజ్యసభ రగడ

తెరపైకి అభిషేక్ సింఘ్వీ పేరు

సీనియర్లకు సీఎం రేవంత్ చెక్

రగిలిపోతున్న ఆశావహులు

అందెశ్రీకి ఆఫర్ ఏమైనట్టు?

సింఘ్వీతో లాభం ఎవరికి? › 5

## కోటి ఎకరాలకు భరోసా కోత!

- బడ్జెట్‌లో రైతుభరోసాకు15 వేల కోట్లు కేటాయింపు
- ఎకరానికి 15 వేలు ఇస్తే.. సీజన్‌కు ఇచ్చేది కోటి ఎకరాలకే
- కేసీఆర్ హయాంలో సీజన్‌కు 1.53 కోట్ల ఎకరాలకు..
- తాజా బడ్జెట్‌తో ప్రతి సీజన్‌లో 50 లక్షల ఎకరాలకు కోత



హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): పెట్టుబడి సాయం రైతుభరోసా (రైతుబంధు)లో భారీ కోతకు రంగం సిద్ధమైంది. ఏటా సుమారు కోటి ఎకరాలకు కోత పెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. తాజా బడ్జెట్ కేటాయింపులే ఇందుకు సాక్ష్యం. బడ్జెట్‌లో రైతుభరోసా పథకానికి ప్రభుత్వం రూ.15,075 కోట్లు మాత్రమే కేటాయించింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి › 5వ పేజీలో

## యువరైతు ఆత్మహత్య



దిగుబడి రాక.. అప్పు తీర్చలేక

మహబూబాబాద్ జిల్లాలో అన్నదాత బలవన్మరణం

ఇనుగుర్తి, ఆగస్టు 10 : పంట దిగుబడులు రాక.. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక యువ రైతు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఇనుగుర్తి మండలం కోక్యాతండాకు చెందిన జాటోత్ రమేశ్ (36) తనకున్న ఎకరం భూమితోపాటు 10 ఎకరాలు కౌలుకు తీసుకొని మూడేండ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. పత్తి, మిర్చి, వరి పండిస్తున్నాడు. ఈ మూడేండ్లలో సుమారు రూ.15 లక్షల వరకు అప్పు తెచ్చి పంట పెట్టుబడిగా పెట్టాడు. పంట దిగుబడి సరిగ్గా రాక, అప్పులు తీర్చే మార్గం › 2వ పేజీలో






## కొత్తగా ఆరు రైల్వే లైన్లు!

పాండురంగాపురం-మల్కాన్‌గిరి మధ్య అంతర్రాష్ట్ర లైన్



డోర్నకల్-గద్వాల మధ్య 296 కిలోమీటర్ల మార్గం

డోర్నకల్-మిర్యాలగూడ మధ్య 105 కి.మీ రైల్వేలైన్

కాచిగూడ-జగ్గయ్యపేట, రామగుండం-మణుగూరు మధ్య కొత్త మార్గాలకు రైల్వేశాఖ గ్రీన్‌సిగ్నల్

ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.26 వేల కోట్లు

త్వరలో ప్రారంభం కానున్న నిర్మాణ పనులు › 6

## ఉక్కు ఫ్యాక్టరీపై ఒత్తిడి తేవాలి

బయ్యారంపై బీజేపీ ఎంపీలు స్పందించాలి



మల్కాన్‌గిరి రైల్వేలైన్‌తో ఐరన్ ఓర్ తరలింపు సులభం

రైల్వేలైన్లకు అనుగుణంగా › 6

పరిశ్రమలు ఏర్పాటు చేయాలి : వినోద్